విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జిల్లా వ్యాప్తంగా కోడిపందాల శిబిరాలపై దాడులు

- 285 కేసుల నమోదు
- 670 మంది అరెస్ట్
- రూ.3,32,370 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: ఏలూరు జిల్లా వ్యాప్తంగా కోడి పందాలు, పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించి 285 కేసుల నమోదు,670 మంది వ్యక్తుల ను అరెస్టు చేసి రూ. 3 లక్షల32 వేల 370నగదు,323 కోడి కత్తులు,353 కోడిపుంజులు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ శర్మ తెలిపారు.
సంక్రాంతి పండుగల పేరుతో కొంత మంది దురాశపరులు, కోడిపందాలు, జూదం వంటి వాటిని నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అసాంఘిక , జూద కార్యకలాపాలు జరగకుండా ఎక్కడికక్కడ పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా కోడి పందాలు, పేకాట, గుండాట వంటి వాటిని నిర్వహించకుండా ముందస్తుగా బరుల నిర్వాహకులను స్థల యజమానులు, కోడి కత్తులు కట్టేవారు, కత్తుల తయారీదారులను పిలిపించి రెవెన్యూ అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి నోటీసులు అందజేయడం తో పాటు ముందస్తుగా బైండోవర్ చేసామన్నారు.
గ్రామస్థాయిలో, పట్టణ స్థాయిలో సంక్రాంతిని సంప్రదాయపద్ధంగా కుటుంబ సభ్యుల సమక్షంలో జరుపుకోవాలని గాని, చట్ట వ్యతిరేక జూద కార్యక్రమాలలో పాల్గొని కేసులలో చిక్కుకోవద్దని, సంక్రాంతి అంటేనే సంప్రదాయబద్ధంగా జరుపుకునే పండుగ అన్నారు.

గుండాట, పేకాట శిబిరాలను తొలగించిన పోలీసులు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : మండలంలో అమ్మవారి గూడెం గ్రామంలో పేకాట, గుండాట కు ఏర్పాటుచేసిన శిబిరాలను సోమవారం పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటి బాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయాల పేరుతో కొంతమంది స్వార్థపరులు కార్యకలాపాలు, కోడి పందాలు, పేకాట నిర్వహిస్తూ సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుస్తున్నారని పండగల ఔచిత్యాన్ని దూరం చేస్తున్నారని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిబిరాలను తొలగించి సామానులను పోలీసు స్టేషన్ కు తరలించి సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

దొడ్డనపూడిలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర- కాళ్ళ : దొడ్డనపూడి గ్రామ సర్పంచ్ కొల్లి సుబ్బారావు సహకారంతో భాస్విని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినంద నీయమని కాళ్ల వైద్యాధికారిణి డాక్టర్ పి. రమా మహేశ్వరి అన్నారు. దొడ్డనపూడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో 50మంది మహిళలు పాల్గొని అందమైన ముగ్గులు వేశారు. మొదటి స్థానం కొట్టి తులసి మైక్రో ఓవెన్, బొడ్డు దుర్గా ద్వితీయ స్థానం సాధించి గ్రైండర్ అందుకుంది బహుమతిని అందుకుంది. తృతీయ స్థానం కొప్పర్తి బాల మాధవి మిక్సీ గెలుపొంది కాళ్ళ వైద్యాధికారిణి డాక్టర్ రమా మహేశ్వరి చేతుల మీదుగా అందుకున్నారు. మొదటి బహుమతికి రూ. 1500, రెండో బహుమతికి రూ.1000, మూడో బహుమతికి రూ.500 చొప్పున చొప్పున ఆర్థిక సాయం డాక్టర్ పి. మహేశ్వరి అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సహక బహుమతిగా వాటర్ బాటిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి దేవి, కొల్లు.పద్మజ,కొల్లు భాస్విని, ఉప సర్పంచ్ నక్కా. వీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఏలూరు : సంక్రాంతి సందర్భంగా స్థానిక పత్తేబాద బ్రహ్మంగారి గుడి వీధి సెంటర్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ, ఆంధ్ర ప్రదేశ్ చేతి వృత్తుదారుల సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో సంక్రాంతి సంబ రాలు ఘనంగా జరిగాయని ఆయా సంఘాల బాధ్యులు కొల్లి ఈశ్వర్, పిచ్చుక ఆదిశేషులు తెలిపారు. ఆదిశేషు మాట్లాడుతూ యువతను దురలవాట్లకు దూరంగా ఉంచి వారిని దేశభక్తి కలిగిన పౌరులనుగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని ఆ రకంగా అనేకమంది యువతను తీర్చి దిద్దామని తెలిపారు. డి వై ఎఫ్ ఐ ఆటల పోటీలను 19 88 నుండి నేటి వరకు ప్రజల సహకారంతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఆదిశేషు తెలిపారు. ఆటల పోటీల నిర్వహణకు అనేకమంది దాతలు బహుమతులు నగదు రూపంలో ఇచ్చి సహకరించారని వారికి మా సంఘ లతరపున హృదయపూర్వక అభివందనములు త తెలియజేస్తున్నామని తెలిపారు. దేశంలో నేడు పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం మతం పేరిట మారణ హోమం సృష్టిస్తూ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి తన మనువాద అజెండాను ముందుకు తీసుకొచ్చి ప్రజల మధ్య అంతర్యుద్ధం సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు కొల్లి ఈశ్వర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరముల నుండి డివైఎఫ్ఐ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలిన రామయ్య గౌడ్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ ప్రజల సహకారంతో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని నేను నా సతీమణి కాత్యాయని పూర్తిగా భాగస్వాములై పని చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆటల పోటీలలో విజేతలకు బాలిన రామయ్య గౌడ్ , సతీమణి కాత్యాయని, సోషల్ వర్కర్ అల్లం సుబ్బారావు, డివైఎఫ్ఐ ఏలూరు పట్టణ నాయకులు కొల్లి ఈశ్వర్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషులు బహుమతి ప్రదానం చేశారు. మ్యూజికల్ బాల్ లో ప్రథమ కీర్తి పూజిత ద్వితీయ భార్గవి ముగ్గుల పోటీలు ప్రథమ కొండపల రోజా ద్వితీయ దయయంత్రి లలిత తృతీయ శ్యామల కన్సొలేషన్ జాహ్నవి స్లో సైక్లింగ్ ప్రథమ చరణ్ కుమార్ బి. ద్వితీయ సాయిరాం సీసాల ఆట ప్రథమ భావన ద్వితీయ వై.సాయిరాం లకు బహుమతి ప్రదానం చేశారు ఆటల పోటీలు నిర్వహిస్తున్నందుకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్యను చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీని అభినందించారు.

వ్యసనాల బారిన పడకుండా క్రీడలు దోహదం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - ఏలూరు : పండుగల పేరుతో యువత కోడి పందేలు, పేకాట లాంటి దురలవాట్లకు గురికా కుండా వుండేందుకు ఆటల పోటీలు దోహదం చేస్తాయని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. సంక్రాంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఏఐ వైఎఫ్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో పాత చింతలపూడిలో నిర్వహించిన కబడ్డీ, ముగ్గులు, పరుగు పందాలలో విజేతల బహుమతి ప్రదానోత్సవ సభలో మన్నవ కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహమతి ప్రదానోత్సవ సభకు తొర్లపాటి బాబు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ పండుగల సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలు ద్వారా గ్రామీణ ప్రాంత యువతలో దాగి వున్న ప్రతిభాపాటవాలు వెలుగు లోకి వస్తాయన్నారు.వారిలో క్రీడా స్ఫూర్తి పెంపొంది జీవితంలో మంచి లక్ష్యాలను సాధించదానికి దోహదం చేస్తాయన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి పుల్లూరి సోమ శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కలుగజేయడమే కాకుండా యువతలో దాగివున్న ప్రతిభా పాటవాలు, నైపుణ్యత వెలుగు లోకి వచ్చి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందిస్తాయన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్మాని యేలు, వార్డు మాజీ సభ్యులు పరదేశి మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీత కంభం సుజాత మాట్లాడుతూ సంక్రాంతి లాంటి పర్వదినాల సందర్భంలో యువత ఆచార సాంప్ర దాయాల పేరుతో కోడి పందేలు, పేకాట లాంటి దురల వాట్లకు గురికా కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించా లన్నారు. యువతలో దాగివున్న శక్తి సామర్థ్యా లను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిం చాలని కోరారు.క్రీడలు యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో బోడ వజ్రం, ఎస్ కే జానీ ఎస్ కే మస్తాన్, ఎస్ కే లాల్ బి, సీపీఐ శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వర రావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి తోర్లపాటి రాజు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు పల్లె మున్న, నంబూరి చిన్న సాంబ, తదితరులు పాల్గొ న్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, కబడ్డీ, రన్నింగ్ పోటీల విజేతలకు బహు మతులు అందజేశారు. ముందుగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న యువతులు కోలా టంతో బహుమ తులు సభ ప్రారంభమైంది. ఈ బహుమతులను టిడిపి నియోజకవర్గ నాయకులు గుడిపూడి రవిబాబు, డొనేట్ చేశారు.వారికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

క్రీడలతో మానసిక స్థైర్యం పెంపు

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర - పెంటపాడు : పండుగలు పేరుతో యువత పేకాట,కోడిం పందేలు లాంటి చెడు వ్యసనాలు బారిన పడకుండా వుండేందుకు ఆటల పోటీలు, క్రీడలు లాంటివి ఎంతగానో దోహదం చేస్తాయని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు.సంక్రాంతి సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పెంటపాడులో బిసి కాలనీలో నిర్వహించిన మ్యూజికల్ చైర్స్, ముగ్గులు పోటీల విజేతల బహుమతి ప్రదానోత్సవ సభలో భీమారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.బహుమతి ప్రదానోత్సవ సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించారు. భీమారావు మాట్లాడుతూ పండుగల సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలు గ్రామీణ ప్రాంత యువతలో దాగివున్న ప్రతిభాపాటవాలు వెలుగు లోకి వస్తాయన్నారు.వారిలో క్రీడా స్ఫూర్తి పెంపొంది జీవితంలో మంచి లక్ష్యా లను సాధించడానికి దోహదం చేస్తాయ న్నారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్ప కుమారి మాట్లాడుతూ సంక్రాంతి లాంటి పర్వ దినాలను పురస్కరించుకుని ముగ్గులు, మ్యూజికల్ చైర్స్ లాంటి పోటీలు నిర్వహించడం ముదా వహ మన్నారు.ఇలాంటి పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కలుగ జేయడమే కాకుండా యువతలో దాగివున్న ప్రతిభా పాటవాలు, నైపుణ్యత వెలుగు లోకి వచ్చి వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందిస్తా యన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ సంక్రాంతి లాంటి పర్వదినాల సందర్భంలో యువత ఆచార సాంప్రదాయాల పేరుతో కోడి పందేలు, పేకాట లాంటి దురలవాట్లకు గురి

కాకుండా కాపాడేం దుకు ప్రభు త్వాలు పెద్ద ఎత్తున క్రీడలు నిర్వ హించాలన్నారు. యువ తలో దాగి వున్న శక్తి సామర్థ్యా లను గుర్తించి తగిన ప్రోత్సాహం అందిం చాలని కోరారు.క్రీడలు యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొంది స్తాయ న్నారు. రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

పందేలు, జూద క్రీడలకు హద్దు, అదుపులేదు

విశాలాంధ్ర - లింగపాలెం : మూడు రోజులపాటు పందేలు.. కోత ముక్క.. గుండాట.. పేకాటలు.. చిత్తులాటలు గ్రామీణ ప్రాంతమైన లింగపాలెం మండలంలో హద్దు, అదుపు లేకుండా జరిగాయి. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఈ జూద క్రీడల్లో అనేక మోసాలకు పాల్పడి కొందరు జూదగాళ్ళు జేబులు నింపుకున్నారు. అమాయకులు వీరి వలలో చిక్కుకుని పెద్ద మొత్తంలో డబ్బు పోగొట్టుకున్నారు. ఏడాదంతా వివిధ వృత్తుల ద్వారా కూడబెట్టుకున్న సొమ్మును అనేక మంది పోగొట్టుకున్నారు. మండలంలో విద్యుత్ దీపాల వెలుతురులో కోడి పందేలు, జూద క్రీడలు సాగాయి. మండలం మొత్తం మీద దాదాపు రెండు వేల పుంజులు పోటీ పడ్డాయి. పందేలను చూసేందుకు వచ్చిన వారిని అదుపు చేయటం నిర్వాహకులకు సాధ్యంకాలేదు. దీంతో తోపులాటలు జరిగాయి. కోడి పందేలను అరికడతాం, జూద క్రీడలు జరగనివ్వబోమని అధికారులు చెప్పిన మాటలు వట్టి మాటలు కావటంతో ప్రజల్లో అధికారులు ఇచ్చిన హామీలపై విమర్శలు నెలకొన్నాయి.
పోలీసులపై ఎదురుదాడి : టీసీహెచ్ఆర్ పాలెంలో ఆదివారం రాత్రి పందేలను అరికట్టేందుకు వెళ్ళిన పోలీసులపై జూదగాళ్ళు ఎదురుతిరిగారు. అన్ని చోట్ల జరుగుతుంటే మా ఊరు ఎందుకొచ్చారంటూ మూకుమ్మడిగా చుట్టుముట్టారు. పందేలు వేస్తున్న ముగ్గురిని పోలీసులు పట్టుకుంటే వారిని తీసుకువెళ్ళ వద్దంటూ అడ్డు చెప్పారు. దీంతో చేసేదిలేక వారిని వదిలేయటమేకాక, పందేల నుంచి పోలీసులు వెనుతిరిగి వచ్చారు. దీనిపై పోలీసులను ప్రశ్నిస్తే అదేమీ లేదంటున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలు నుంచి పందేలు, జూద క్రీడలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుని నిలిపివేశారు.

పందేల జోరు- రాజకీయ నేతలదే పెత్తనం

- చేతులు మారిన లక్షలాది రూపాయలు
- మూడు రోజుల పాటు యథేచ్ఛగా శిబిరాల నిర్వహణ

విశాలాంధ్ర-మండవల్లి: సంప్రదాయ క్రీడలు ముద్దు, జూదాలు వద్దు అన్న నినాదాలు సంక్రాంతి పండుగ వేళ రాజకీయ నేతల వత్తిళ్లతో కాలగర్భంలో కలిసిపోయాయి.చట్టవ్యతిరేక క్రీడలు నిర్వహించకుండా పండుగకు ముందే పలువురిపై బైండోవరు కేసులు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపినా భోగి,సంక్రాంతి,కనుమ మూడు రోజులపాటు నిర్విఘ్నంగా రేయింబవళ్ళ కోడిపందాలు,జూదాలు,గుండాటలు సాగాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది అధికార పార్టీ నేతలు ఎవ్వరికి వారే తమ పట్టుని నిలుపుకునేందుకు తమ గ్రామాల్లో పందాలు జరిగేలాగా ఆరాటపడ్డారు. జాతీయరహదారులకు చేరువలోనే పెద్ద ఎత్తున శిబిరాలు ఏర్పాటు చేసినా అడ్డుకోవాల్సిన రక్షక భటులెవ్వరు ఆవైపు కన్నెత్తి చూడలేదనే విమర్శలు వెల్లువెత్తాయి. చావలిపాడు,పెరికెగూడెం, లింగాల, భైరవపట్నం.పులపర్రు, చింతపాడు, ఇంగిలిపాక లంక గ్రామాల్లో అడ్డు అదుపు లేకుండా పందాలు.జూదాలు జరిగాయి. ప్రజలకు మేలు చేస్తామంటూ గద్దెనెక్కిన పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన వారు ఖద్దరు చొక్కాలు ధరించి శిబిరాల వద్ద కార్యకలాపాలను ముందుకు నడిపారు. నేతల అనుచరులు సైతం పందాలు,జూదాలు సాఫీగా సాగేలాగా కర్రలతో శిబిరాల వద్ద హల్‌చల్ చేస్తు పెత్తనం సాగించేశారు. పందాలను వీక్షించేందుకు టెంట్లు,కుర్చీలు,లైట్లు ,తినుబండారాల స్టాళ్లను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ శిబిరాలవద్దనే ఉందన్నట్లు చేశారు. చట్టవ్యతిరేకంగా జరిగే క్రీడలను పలు సంస్థల ప్రతినిధులు సొమ్ముచేసుకుని జేబులు నింపుకున్నారని శిబిరాల వద్ద నిర్వాహకులు నిర్భయంగా చెబుతున్నారు.

అమ్మవారికి మొక్కుబడి తీర్చుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర -భీమవరం టౌన్: స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి మొక్కుబడి తీర్చుకున్నారు. ఆలయా నికి వచ్చిన ఆయనకు దేవస్థానం అధికారులు, పాలకమండలి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు చీర,సారెను సమర్పించి ప్రత్యేక పూజలు జరిపారు. తదనంతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బెల్లంతో తులాభారం నిర్వహించి అమ్మవారికి మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని పూజించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులతో పాటు ఆయన సోదరులు బాలాజీ దంపతులు, చల్లారావు దంపతులు, కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వై భద్రాజీ, పాలకమండలి చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, పాలకమండలి సభ్యులు చెలంకి గిరి, ముత్యాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌లకు బానిసలవుతున్న చిన్నారులు

ఆరోగ్య సమస్యలతో పాటు పఠనాసక్తిని కోల్పోతున్న విద్యార్థులు

విశాలాంధ్ర-మండవల్లి: చందమామరావే- జాబిల్లిరావే అంటూ గోరుముద్దలు తినిపించే రోజులు పోయాయి.నేటి ఆధునిక యుగంలో పిల్లలు మారం చేస్తే మొబైల్ ఫోన్లు చేతికి ఇవ్వటంతో వారికి తెలియకుండానే బానిసలు అవుతున్నారు.దీనికి తోడు సాంకేతిక విప్లవం మాటున పుట్టుకొస్తున్న కొత్త కొత్త యాప్‌లు,యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.గంజాయి ,డ్రగ్స్‌కు బానిసలైన కొందరు యువత ఉన్మాదులుగా మారుతున్నారు.మొబైల్‌ఫోన్లలో ఉండే యాప్ ఆటలకు చిన్నారులు,యువత బానిసలవుతున్నారు. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి రాత్రి నిద్రపోయే వరకు ఫోన్లతోనే కాలం గడుపుతున్నారు. ఫలితంగా రోజురోజుకి మానసికంగా రుగ్మతలకు లోనవుతున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఆన్‌లైన్ తరగతుల నిర్వహణతో విద్యార్థుల్లో ఫోన్ల వాడకం పెరిగింది. తరగతులు అయిన తరువాత గేమ్సు ఆడుకోవటం,చాటింగు చేయటం,అనవసరమైన వీడియోలు చూస్తూ ప్రధానమైన చదువుపై ఏకాగ్రతను కోల్పోతున్నారు. ప్రస్తుతం యధావిధిగా పాఠశాలలు జరుగుతున్నా చిన్నారులు పూర్తి స్థాయిలో చదువుపై దృష్టి నిలపలేకపోతున్నారు.ఎప్పుడు ఏదో ఒక యాప్‌తో కాలక్షేపం చేస్తున్నారు. ముఖ్యంగా మొబైల్‌గేమ్‌ల పట్ల పిల్లలు ఆకర్షిలవుతున్నారు. రకరకాల ఆటలు ఉండటంతో పిల్లలు కాలక్షేపం కోసం సరదాగా ఆటలు మొదలు పెడుతూ క్రమంగా ఫోన్లకు బానిసలవుతున్నారు. పిల్లలు ఉత్సాహకతతో ఒక లెవల్ పెంచుతూ రోజుకు 5 గంటలనుండి 8 గంటల వరకు ఆడుతున్నారు. శెలవు రోజుల్లో పిల్లలు ఫోన్లకు మరింత చేరువ అవుతూ శారీరక ధారుఢ్యాన్ని పెంచే క్రీడలపైనా చదువుపై ధ్యాస, ఏకాగ్రతను కోల్పోతున్నారు.కొందరైతే ఆటల్లో పడి భోజనాన్ని మానివేస్తున్నారు. తల్లిదండ్రులు గట్టిగా మందలిస్తే ఇంట్లోని వస్తువులు పడవేయటం,తిరగబడటం చేస్తున్నారు. మొబైల్ ఆటలతో పిల్లల చదువు దెబ్బతింటుందని తల్లి దండ్రులు ఆందోళన చెందుతుండగా విద్యారంగ నిపుణులు,సైకాలజిస్టులు ఫోన్ల వాడకంతో కంటి సమస్యలతో పాటు పుస్తక పఠనంపైనా ఆసక్తి తగ్గుతుందని హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇరుకు గదుల్లో భోధన, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా ప్రాంగణాలు లేకపోవటంతో చిన్నారులు విద్యాసంస్థల్లో ఉన్న సమయాల్లో వత్తిళ్ల నడుమ చదువు, ఇంటివద్దకు చేరగానే ఫోన్లతోను కాలం గడిపేస్తున్నారు.పాఠశాలల్లోను విద్యార్థులకు ఫోన్‌ల వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంక్రాంతిని ఆనందంగా గడపాలి

విశాలాంధ్ర - ఏలూరు : సంక్రాంతి పండుగ దినాలలో ప్రతి గ్రామం లోనూ ప్రజలంతా ఆనం దంగా సంతోషంగా గడపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు అన్నారు. ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామం గీతా కాలనీలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. బాల బాలికలకు పరుగు పందెం, మహిళలకు ముగ్గుల పోటీ, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలను వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ గీతా కాలనీ కమిటీ సభ్యులు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు, బాల బాలికలకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు పోటేలు పెంటయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు ఏరియా కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి, ఇందిర జిల్లా నాయకురాలు ఎం. విజయ, గీతా కాలనీ కమిటీ సభ్యులు పి.సూర్యరావు, నాగరాజు, వెంకటేష్, సత్యనారాయణ, రాము తదితరులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోడి పందాలు, పేకాట, తదితర చెడు ఆటలు వైపు వెళ్లకుండా నివారించడానికి వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోటీలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన కమిటీ సభ్యులకు, గీతా కాలనీ వాసులకు వెంకటేశ్వరరావు, పెంటయ్య అభినందనలు తెలిపారు.

నాగిడి సాంబమూర్తి మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర -భీమవరం: భూ పోరాట యోధుడు కామ్రేడ్ నాగిడి సాంబ మూర్తి మనుమడు నాగిడి సాంబమూర్తి (40) ఆకస్మికంగా సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సాంబమూర్తి మృతి వార్త తెలిసిన వెంటనే భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్ వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ తాత నాయుడు సాంబమూర్తి ఆదర్శాలకు అనుగుణంగా మనవడు సాంబమూర్తి పనిచేసేవాడని తెలిపారు. తాము చేసిన ఉద్యమాల్లో పాల్గొనేవాడని ఆ ప్రాంతంలో భూ ఉద్యమాలు జరిగేటప్పుడు తను కూడా ఉండేవాడని కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకితభావం పనిచేసారని అతని మరణం ఈ ప్రాంతంలో తీరనిలోటని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగిడి శాంతమూర్తి, నాగిడి తులసీరావ్, నాగిడి నాగరాజు, తిరుమాని చంటి రాజు, తిరుమాని కామేశ్వరరావు, నాగిడి సత్యనారాయణ పార్టీ సభ్యులు అభిమానులు బంధువులు పెద్ద ఎత్తున అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.
సిపిఐ జిల్లా సమితి సంతాపం: నాగిడి సాంబమూర్తి మృతికి సిపిఐ జిల్లా సమితి తరపున జిల్లా కార్యదర్శి కోణాల భీమారావు, సిపిఐ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెక్కంటి జగదాంబ,సికిలే పుష్పకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు , పార్టీ నాయకులు సిహెచ్ రంగారావు, నెక్కంటి క్రాంతి కుమార్, ఆకల రాము, సలపల శ్రీను, వై.వి.ఆనంద్, అడ్వకేట్ మల్లుల శ్రీనివాస్ తదితరులు సంతాపం తెలిపారు.

యథేచ్ఛగా కొనసాగిన కోడిపందాలు

విశాలాంధ్ర-టి.నరసాపురం : సంక్రాంతి పండుగను పురస్క రించు కొని మండలంలోని టి నరసాపురం, తిరుమల దేవిపేట, బందంచర్ల, అప్పలరాజు గూడెం, బండివారి గూడెం గ్రామాల్లో సోమవారం యధేచ్ఛగా కోడి పందాలు నిర్వహించారు. సుదూర ప్రాంతాలు హైదరాబాద్, విజయవాడ వంటి ఇతర ప్రాంతాల నుండి సంక్రాంతి పండుగకు గ్రామాలకు వచ్చిన వారు ఉత్సాహంగా పందాల్లో పాల్గొని భారీ ఎత్తున బెట్టింగులు కాస్తున్నారు. మండలంలో రోజుకు సుమారు కోటి రూపాయల వరకు చేతులు మారి వుండవచ్చునని పలువురు అభిప్రాయపడు తున్నారు.గత రెండు రోజుల పాటు జోరుగా సాగిన గుండాట, పేకాట వంటి జూదాలను పోలీసులు హెచ్చరించ టంతో నిలిపివేశారు. కొన్ని చోట్ల పందాల బరిలవద్ద మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొని కోడి పందాలను తిలకించారు. అధికారులు ఎన్ని హెచ్చరికలు జారీ చేసిన పందెం రాయుళ్ళు సాంప్రదాయం ముసుగులో కోడి పందాలు నిర్వహించారు.

వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర- పెంటపాడు : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బండారు శ్రీని వాసరావు కనుమ పండుగ సందర్భంగా తన తండ్రి బండారు కన్నయ్య, తల్లి బండారు సీతారావమ్మ జ్ఞాపకార్థం 100మంది, వృద్ధు లకు, వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బోడబళ్ళ లక్ష్మీనారాయణ పాల్గొని తన తల్లిదండ్రుల పేర్ల మీద ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా హర్షించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీనివాసరావుతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో ట్రాఫిక్ జామ్

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరులో సోమవారం ట్రాఫిక్ స్తంభించింది. వాహ నాలు నిలిచిపోవటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. టోల్ ప్లాజా పన్ను తప్పించుకోవడం కోసం వాహన దారులు ఉంగుటూరు నుంచి రాకపోకలు సాగించడం వల్లనే ట్రాఫిక్ జామ్ జరిగిందని గ్రామస్తులు అంటున్నారు. దానికి తోడు సోమవారం సంత కావడంతో విపరీతంగా రద్దీ పెరిగింది. గంట పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రతిరోజు ఈ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని ప్రజలు అంటున్నారు.

రూ. 1,00,116లు అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంకు చెందిన విశ్రాంతి ఉద్యోగ దంపతులైన మండవ సుబ్రమణ్యం, విజయలక్ష్మి దంపతులు చిన్నతిరుపతి దేవస్థానంలో నిత్యం జరిగే అన్నదానానికి రూ. 1,00,116లు విరాళంగా ఇచ్చారు. వీరు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానంలో జరిగే అన్నదానానికి ఈ నిధులను ఆలయ అధికారులకు అందించారు.

కోడి పందాలు వీక్షించిన తెలంగాణ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కాళ్ళ: సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ఎం.ఎల్.ఏ టి.ప్రకాష్ గౌడ్ జక్కరంలో జరిగే సంక్రాంతి సంబరాల్లో పాల్గొని,అక్కడ జరిగిన కోడి పందాలను వీక్షించారు. మూడు రోజుల పండుగను స్నేహితులతో కలిసి చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర లకు కోడి పందాల సంప్రదాయం ఎన్నో ఏళ్ల నుండి కొనసాగుతుందన్నారు. కూ చం పూడి సతీష్ రాజు,రమేష్ రాజు లతో స్నేహం ఉండడంతో వచ్చినట్లు, వారి ఆతిధ్యం మరువలేనిది అన్నారు.గ్రామ ప్రజలు ఆయన ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జక్కరం ఉప సర్పంచ్. కూచంపుడి. లక్ష్మీ పతి రాజు, పి.సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీలో పంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్లదేవి, సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి ల చేతులమీదుగా అందజేశారు. అంతేకాక ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేసిన ప్రతి మహిళకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్ర మంలో ముప్పిడి చినబాబు, పులపల్లి రవికుమార్, ఏలేటి భాస్కర రావు, ఊసల దివ్య తదితరులు పాల్గొన్నారు.